ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేయాలి

నర్సంపేటరూరల్, అక్టోబర్ 8: మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ, దసరా ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులకు బతుకమ్మ, దసరా వేడుకల ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు.

రావణవధకు ఏర్పాట్లు

వర్ధన్నపేట, అక్టోబర్ 8: దసరా ఉత్సవాల కోసం వర్ధన్నపేట పట్టణంతోపాటు ఇల్లందలో భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. మండలకేంద్రంలోని ఆకేరువాగు పక్కన ఉన్న రామ్‌లీలా మైదానం, ఇల్లందలో జాతీయ రహదారి పక్కన ఇల్లంద-కట్ర్యాల గ్రామాల మధ్య ఉన్న మైదానంలో రావణ వధ కార్యక్రమాన్ని ఏటా నిర్వహిస్తున్నారు. ఇల్లందకు చెందిన అన్ని పార్టీల ప్రతినిధులు, నిర్వహన కమిటీ బాధ్యులు మంగళవారం మైదానాన్ని పరిశీలించారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

గీసుగొండ, అక్టోబర్ 8: చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందిన ఘటన వరంగల్ 15వ డివిజన్ ధర్మారంలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సింగరబోయిన కుమారస్వామి(60) మద్యం మత్తులో ఈ నెల 5న గొర్రెల మంద వద్ద గొర్రెలకు వేసే మందు తాగాడు. వాంతులు చేసుకుంటున్న అతడిని గమనించిన కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడి కమారుడు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కుమార్ తెలిపారు.

వైద్య కళాశాలకు పార్థివదేహం

వరంగల్‌చౌరస్తా, అక్టోబర్ 8: వైద్య విద్యార్థుల పరిశోధనలకు పార్థివదేహాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలంగాణ నేత్ర, అవయవ, శరీరదాతల అసోసియేషన్ అధ్యక్షుడు కొడ్రెడ్డి మల్లారెడ్డి అన్నారు. కొత్తవాడకు చెందిన విష్ణుదాస్ గోపాల్‌రావు(65) అనారోగ్యంతో మృతి చెందాడు. అతడి సోదరులు రామ్మోహన్ రావు, వెంకటేశ్వరరావుతోపాటు కుటుంబ సభ్యుల అంగీకారంతో నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలకు పార్థివదేహాన్ని అప్పగించారు.

సీఎం కప్ టార్చ్ రిలేపై సమావేశం

ఖిలావరంగల్, అక్టోబర్ 8: కలెక్టరేట్‌లో సీఎం కప్ టార్చ్ రిలేపై అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి అధికారులతో మంగళవారం సమీక్షించారు. ఈ నెల 16న నిర్వహించనున్న టార్చ్ రిలే కార్యక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. సమావేశంలో డీసీపీ రవీందర్, డీవైసీ సత్యవాణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలతారెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★కాకతీయ యూనివర్సిటీ దగ్గర్లో, Reliance Smart Pointకి సమీపంలో నెలకు 25K Rents వచ్చే North East Facingలో గల G+1 ఇల్లు (221 Sq.yds) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 8639002604.
NTW-326343

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఖిలావరంగల్ : కలెక్టరేట్‌లో అధికారులతో కలిసి బతుకమ్మ ఆడుతున్న కలెక్టర్ సత్య శారద

వరంగల్‌చౌరస్తా: ఎంజీఎంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సూపరింటెండెంట్ డాక్టర్ మురళి

గీసుగొండ: ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న మహిళా ఉద్యోగులు, సిబ్బంది

కార్యాలయాల్లో బతుకమ్మ సందడి

- ఆడిపాడిన ప్రభుత్వ ఉద్యోగులు
- బతుకమ్మ పాటలతో మర్మోగిన ఆఫీసులు

పర్వతగిరి : ఎంపీడీవో కార్యాలయంలో..

వరంగల్‌చౌరస్తా/గీసుగొండ/పర్వతగిరి, అక్టోబర్ 8: తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా మంగళవారం ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లో మహిళా ఉద్యోగులు భారీ బతుకమ్మను తయారు చేసి వేడుకలు నిర్వహించారు. ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చిలుక మురళి పాల్గొని ఎంజీఎం మహిళా ఉద్యోగులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలకు ఎంజీఎం హాస్పిటల్ తరపున భారీ బతుకమ్మతో మహిళా ఉద్యోగులు హాజరయ్యారు. గీసుగొండ మండలంలోని మహిళా ప్రభుత్వ ఉద్యోగులు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. పాటలు పాడుతూ నృత్యాలు చేసి సంబురాలు చేసుకున్నారు. ఎంపీడీవో రియాజుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ అన్నారు. మహిళలంతా ఒక చోట చేరి పూలను పూజించడం తెలంగాణలో గొప్ప సంస్కృతి అని కితాబిచ్చారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్, ఆర్ఐ సాంబయ్య పాల్గొన్నారు. పర్వతగిరి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఎంపీడీవో శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు హాజరై కోలాటం ఆడారు. ఐకేపీ, ఈజీఎస్ సిబ్బంది, కార్యదర్శులు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో సుశీల్‌కుమార్, ఏపీఎం తోటకూరి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

ఖిలావరంగల్: తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా పూలను దేవతగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని కలెక్టర్ సత్య శారద అన్నారు. కలెక్టరేట్‌లో తెలంగాణ టీజీవో, టీఎన్జీవో, రెవెన్యూ, 4వ తరగతి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డల ఔన్నత్యానికి సూచిక బతుకమ్మ అన్నారు. తీరొక్క పూలను పేర్చి మహిళలు ఆటాపాటలతో కొలిచే గొప్ప పండుగ బతుకమ్మ తెలంగాణకే సొంతమన్నారు. అనంతరం ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి, డీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్, ప్రధాన కార్యదర్శి గాజి వేణుగోపాల్, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటర మణ, డీబ్ల్యూవో హైమావతి, డీఆర్డీవో కౌసల్యాదేవి, బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, భాగ్యలక్ష్మి, కల్పన, సత్యవాణి, టీటీవోస్ బాధ్యులు ఫణికుమార్, డాక్టర్ బాలకృష్ణ, రాజ్‌కుమార్, రియాజ్, అనురాధ, హేమానాయక్ పాల్గొన్నారు.

గిర్మాజీపేట: బతుకమ్మ పోటీల్లో పాల్గొన్న ఆర్యవైశ్య మహిళలు

సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక..

గిర్మాజీపేట: తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలు అని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ అన్నారు. శ్రీనివాస్ సమక్షంలో ఆర్యవైశ్య మహిళా మిత్ర బృందం సభ్యులకు స్టేషన్‌రోడ్‌లోని మహేశ్వరి గార్డెన్‌లో బతుకమ్మ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ దాండియా ఆటలతో హోరెత్తించారు. ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య మిత్ర బృందం ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు చొల్లేటి కళావతి, జీ శ్రీలత, రాజమణి, సంపూర్ణ, ధన లక్ష్మి, సుప్రియ, స్వరూప, అనసూయ, లక్ష్మి, గార్ల పాటి నాగేంద్రబాబు, గందె శ్రీనివాస్‌గుప్తా, సంతోష్, పూర్ణ, రఘు, భద్రి, సుమన్, కిషన్, సురేందర్ పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరపాలి: ఏసీపీ

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీపీ, సీఐ, ఎస్సైలు

నర్సంపేట, అక్టోబర్ 8: బతుకమ్మ, దసరా ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ కోరారు. పట్టణంలోని అంగడి ఆవరణలో బతుకమ్మ ఏర్పాట్లతోపాటు దసరా జరిగే ప్రాంతాలను మంగళవారం ఆయన మున్సిపల్ అధికారులు, పోలీసులతో కలిసి పరిశీలించారు. సద్దుల బతుకమ్మ రోజున మహిళలకు ఇబ్బందుల్లేకుండా చూడాన్నారు. డీజే పాటలు రాత్రి 8.30 గంటల్లోపు ముగిసేలా చూడాలన్నారు. విద్యుత్ సౌకర్యం, జనరేటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. బతుకమ్మ వేడుకలు నిర్వహించే ప్రతి ప్రాంతంలో ఏర్పాట్లు చేయాలన్నారు. దసరా వేడుకలు జరగనున్న వేంకటేశ్వరాలయం సమీపం, బొడ్రాయి వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. జమ్మి చెట్టు వద్ద గొడవలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సీఐ రమణమూర్తి, ఎస్సైలు అరుణ్ కుమార్‌గౌడ్, రవికుమార్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే దొంతి ఎవరి పక్షమో స్పష్టం చేయాలి'

మాట్లాడుతున్న భట్టు సాంబయ్య

నల్లబెల్లి, అక్టోబర్ 8: నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలంగాణ ఉద్యమకారుల పక్షమా లేదా వ్యతిరేకమా వెంటనే స్పష్టం చేయాలని తెలంగాణ ఉద్యమకారులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సమావేశంలో ఉద్యమకారుల ఫోరం నాయకుడు భట్టు సాంబయ్య మాట్లాడారు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు పొందుపర్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఇటీవల నర్సంపేటలో నిర్వహించిన సదస్సుకు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంతోపాటు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని ఆహ్వానించామన్నారు. ఎమ్మెల్యే గైర్హాజర్ కావడంతో తమ సమస్యలు చెప్పుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ సర్కార్ సానుకూలంగా ఉన్నప్పటికీ తమ సమస్యలను వినేందుకు ఇష్టపడని దొంతి తీరుపై అనుమానాలను వ్యక్తం చేశారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారా లేదా వెంటనే స్పష్టం చేయాలని ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. సమావేశంలో ఉద్యమకారులు బొట్ల పవన్, పరికి నవీన్, కొయ్యడ కుమారస్వామి, కొత్త గట్టు ప్రభాకర్, సామల దేవేందర్, ఓదెల రవి, గాదం శ్రీనివాస్, పప్పు విజయ్‌కుమార్, పల్లికొండ రవి, బొట్ల దయాకర్ పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు సహకరించాలి

రవిచంద్రను సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

కరీమాబాద్, అక్టోబర్ 8: ఉర్సు రంగలీలా మైదానంలో జరగనున్న సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు సహకరించాలని ఉర్సు రంగలీలా మైదానం దసరా ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, వరంగల్ ఎంపీ కడియం కావ్యను మంగళవారం వారు మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్‌బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్నగౌడ్, సహాయ కోశాధికారి వెలిదె శివమూర్తి, ట్రస్టు చైర్మన్ వంగరి కోటి, ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్, నాగపురి రంజిత్, పొగాకు సందీప్, దామెరకొండ వెంకటేశ్వర్లు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కార్యాలయంలో కాలిపోయిన రికార్డులు

పనికర జీపీలో షార్ట్ సర్క్యూట్

నెక్కొండ, అక్టోబర్ 8: పనికర గ్రామ పంచాయతీ కార్యాలయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం జీపీ కార్యాలయంలోని వైరింగ్‌లో షార్ట్ సర్క్యూట్ జరిగి ప్లాస్టిక్ కుర్చీలు, చాపలపై మిరుగులు పడ్డాయి. దీంతో మంటలు అంటుకొని కార్యాలయం మొత్తం వ్యాపించాయి. పెద్దమ్మ గుడి వద్ద ఉన్న భవానీమాత మాలధారులు గమనించి స్థానికుల సహకారంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కార్యదర్శి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లగా, అమీన్‌పేట కార్యదర్శి ప్రియాంకకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. మంటల చెలరేగిన సమయంలో ఎవరూ లేరు. ఘటనా స్థలాన్ని ఎంపీడీవో దయాకర్, ఆర్ఐ నరేందర్ పరిశీలించారు. పలు రికార్డులు, ప్రజాపాలన దరఖాస్తులు, 15 ప్లాస్టిక్ కుర్చీలు, ఇనుప బీరువాతోపాటు వైరింగ్, పరికరాలు కాలిపోయాయి.

సత్యనారాయణకు డాక్టరేట్

ఖిలావరంగల్, అక్టోబర్ 8: వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అధ్యాపకుడు వనం సత్యనారాయణ డాక్టరేట్ అందుకున్నారు. ఖిలావరంగల్ మండలంలోని రంగశాయిపేటకు చెందిన సత్యనారాయణ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం రీసర్చ్ సూపర్‌వైజర్, అసోసియేట్ ప్రొఫెసర్ కె.వినోద్, ఇంటర్నల్ రీసర్చ్ సూపర్‌వైజర్ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్ పర్యవేక్షణలో 'ఇంప్లిమెంటేషన్ ఆఫ్ మెట-హెరిస్టిక్ అల్టిమైజేషన్ అల్గోరిథమ్ టు ఇమ్ప్రూ ది పవర్ క్వాలిటీ ఆఫ్ గ్రిడ్-టైడ్ సీవీ సిస్టమ్' అంశంపై పరిశోధన చేశారు. ఈ సందర్భంగా ఆయన సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధంత గ్రంథానికి గాను వెల్‌టెక్ రంగరాజన్ డాక్టర్ శకుంతల ఆర్‌అండ్‌డీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అధికారులు సత్యనారాయణకు డాక్టరేట్ ప్రదానం చేశారు.

మిల్స్‌కాలనీ సీఐ బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న సీఐ వెంకటరత్నం

ఖిలావరంగల్, అక్టోబర్ 8: మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్‌గా జే వెంకటరత్నం మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సైలు, పోలీసు సిబ్బంది సీఐని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు

బతుకమ్మ విగ్రహానికి రంగులు వేయిస్తున్న కార్పొరేటర్

పోచమ్మమైదాన్, అక్టోబర్ 8: వరంగల్ దేశాయిపేటలోని చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు చేస్తున్నారు. కార్పొరేటర్ సురేశ్‌కుమార్ జోషి ఆధ్వర్యంలో మంగళవారం మైదానాన్ని పరిశుభ్రం చేశారు. అలాగే, బతుకమ్మ తల్లీకూతురు విగ్రహాలకు రంగులు వేయించి, అందంగా తీర్చిదిద్దారు. ఆయన వెంట కార్పొరేషన్ డీఈ రంగనాథం, ఏఈలు కృష్ణమూర్తి, అబీబ్ ఉన్నారు.

బతుకమ్మ విగ్రహం ఏర్పాటు

కాశీబుగ్గ: వరంగల్ 19వ డివిజన్ దుస్సకుంట సమీపంలో గ్రేటర్ కార్పొరేషన్ అధికారులు బతుకమ్మ విగ్రహం ఏర్పాటు చేశారు. కోటి లింగాగుడి రోడ్డును విస్తరించి సీసీ వేశారు. మహిళలు బతుకమ్మ ఆడుకొని దుస్సకుంటలో నిమజ్జనం చేసేందుకు మెట్లు నిర్మించారు. అభివృద్ధి పనులు చేపడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఒకరికి తీవ్ర గాయాలు

చెన్నారావుపేట, అక్టోబర్ 8: రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడిన ఘటన మండలకేంద్రంలో నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారిపై మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన మండల మల్లయ్య గ్రామ శివారులో మక్కలు ఆరబోసి సైకిల్‌పై ఇంటికి వస్తున్నాడు. అదే సమయంలో బైక్‌పై జల్లి గ్రామం నుంచి చెన్నారావుపేటకు వస్తున్న మహ్మద్ రబ్బాని వెనుక నుంచి సైకిల్‌ను ఢీకొట్టాడు. దీంతో మల్లయ్య తలకు తీవ్ర గాయమైంది. పరిస్థితి విషమంగా ఉండడంతో హనుమకొండలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు.

ఇద్దరిపై కేసు నమోదు

కాశీబుగ్గ, అక్టోబర్ 8: వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్‌తోపాటు సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన ఎస్ఆర్‌నగర్‌కు చెందిన కేతిరి రాజశేఖర్, కేతిరి లావణ్యపై కేసు నమోదైంది. వరంగల్ 14వ డివిజన్ ఎనుమాముల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్ఆర్‌నగర్‌లో బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్ల కోసం తాము ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించేందుకు వెళ్లామన్నారు. ఈ క్రమంలో అధికారులు ఇండ్లను కూల్చివేస్తున్నారని వీరు స్థానికులను రెచ్చగొట్టడంతో తమను అడ్డుకుని దాడికి ప్రయత్నించారని ఇక్బాల్ ఫిర్యాదు చేసినట్లు సీఐ అల్లె రాఘవేందర్ తెలిపారు. కేతిరి రాజశేఖర్ మాట్లాడుతూ తహసీల్దార్‌పై తాము దాడి చేయలేదని, తప్పుడు ఆరోపణలను నమ్మొద్దని కోరాడు.

'మాదన్నపేటను విలీనం చేయొద్దు'

నర్సంపేటరూరల్, అక్టోబర్ 8: నర్సంపేట మున్సిపాలిటీలో మాదన్నపేటను విలీనం చేయొద్దని ఎంసీపీఐ(యూ) జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి కోరారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా విలీన ప్రక్రియ చేపడితే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఎంసీపీఐ(యూ) జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, జన్ను రమేశ్, మాజీ సర్పంచ్ కర్నె సాంబయ్య, ఏఐఎఫ్‌డీఎస్ డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు, మహిళా సంఘం సభ్యురాలు మార్త సుధ ఉన్నారు.

ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నాగేంద్రస్వామికి ఎమ్మెల్యే రేవూరి పూజలు

గీసుగొండ, అక్టోబర్ 8: ఊకల్ నాగేంద్రస్వామిని మంగళవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి-సునంధ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానార్చకుడు సముద్రాల సుదర్శనాచార్యులు ఆధ్వర్యంలో పూజలు చేసి, వారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, నాయకులు కొమురారెడ్డి, మాజీ ఎంపీపీ సౌజన్య, నాగరాజు, నరేందర్, సాయిలి ప్రభాకర్ పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనకు సహకరించాలి

మట్టెవాడ, అక్టోబర్ 8: వరంగల్ 29 డివిజన్ ఏకశిలా నగర్ మైసమ్మగుడి బొడ్రాయి ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు మంగళవారం వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్‌ను కలిశారు. ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు నాలుగు రోజులపాటు పోచమ్మ, మైసమ్మగుడి బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మైక్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీపీని కోరారు. ఈ సందర్భంగా ఏసీపీ సానుకూలంగా స్పందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రతిభను వెలికి తీయడమే నిజమైన విద్య

నర్సంపేట, అక్టోబర్ 8: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే నిజమైన విద్య అని సీఏ ప్రసాద్ అన్నారు. నర్సంపేటలోని లీడ్ గ్రంథాలయంలో మంగళవారం కాసుల రవికుమార్ అధ్యక్షతన 'చదువులు-కొత్తదారులు' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఏ ప్రసాద్, డాక్టర్ జగదీశ్వర్ హాజరై మాట్లాడుతూ నూతన విధానాలు అన్వేషిస్తూ విద్యార్థులకు బోధించాలన్నారు. కథలు, పాటలు, గేయాలతో పిల్లలకు చదువుపై ఆసక్తిని పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో లీడ్ గ్రంథాలయం నిర్వాహకులు కాసుల శోభారాణి, కొర్ర రమేశ్, ఇసాక్ పాల్గొన్నారు.

దీప్తిని అభినందిస్తున్న కలెక్టర్ సత్య శారద

జీవంజి దీప్తికి కలెక్టర్ అభినందనలు

ఖిలావరంగల్, అక్టోబర్ 8: పారాలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన జీవంజి దీప్తితోపాటు ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమేశ్‌ను కలెక్టర్ సత్య శారద మంగళవారం తన చాంబర్‌లో అభినందించారు. దేశానికి క్రీడారంగంలో పథకం సాధించిన దీప్తి, ఆమె గురువు ఇద్దరూ వరంగల్ జిల్లాకు చెందిన వారు కావడం గర్వకారణమన్నారు. యువతకు స్ఫూర్తిదాయకం కావాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో సత్యవాణి పాల్గొన్నారు.

సైకిళ్లపై తిరుగుతూ అవగాహన కల్పిస్తున్న అటవీ సిబ్బంది

వన్య సంపదను కాపాడుకోవాలి : ఎఫ్ఆర్వో

ఖానాపురం, అక్టోబర్ 8: వన్య సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నర్సంపేట ఎఫ్ఆర్వో రవికిరణ్ అన్నారు. పాకాలలో మంగళవారం వన్య ప్రాణుల వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ సిబ్బంది పాకాల అడవుల్లో సైకిళ్లపై తిరిగి అవగాహన కల్పించారు. అనంతరం ఎఫ్ఆర్వో మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై రాజేశ్‌రెడ్డి

బతుకమ్మ, దసరా వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 8: సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలను శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై రాజేశ్‌రెడ్డి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో శ్రీవాణి, తహసీల్దార్ ఫణికుమార్, ఎస్సై ఆధ్వర్యంలో బతుకమ్మ, దసరా ఉత్సవాల నిర్వహణపై సమీక్షించారు. బతుకమ్మ నిర్వహించే ప్రాంతాల్లో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

బండా ప్రకాశ్‌ను ఆహ్వానిస్తున్న ఉత్సవ సమితి సభ్యులు

బండా ప్రకాశ్‌ను కలిసిన ఉత్సవ సమితి

కాశీబుగ్గ, అక్టోబర్ 8: చిన్నవడ్డేపల్లి సమీపంలో నిర్వహించనున్న రావణవధ ఉత్సవాలను సహకరించాలని ఎమ్మెల్సీ డాక్టర్ బండా ప్రకాశ్‌ను కాశీబుగ్గ దసరా ఉత్సవ సమితి సభ్యులు కోరారు. ఈ మేరకు ఆయనను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు దూపం సంపత్‌కుమార్, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, మాజీ కార్పొరేటర్లు ఓని భాస్కర్, బయ్యాస్వామి, సముద్రాల పరమేశ్వర్, సిలువేరు థామస్, రామ యాదగిరి, రాచర్ల శ్రీనివాస్, మార్త ఆంజనేయులు, సిందం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎరువుల కేంద్రాన్ని పరిశీలిస